బాల సాహిత్యానికి జగదీశ్వర్ సేవలు చిరస్మరణీయం

- ప్రముఖ సాహితీవేత్త పురుశోత్తమాచార్య

గరిపల్లి అశోక్‌ను సన్మానిస్తున్న పురుషోత్తమచార్యులు

రామగిరి, జూలై 17: బాల సాహిత్యానికి దివంగత పెండెం జగదీశ్వర్ చేసిన సేవలు చీరస్మరణీయమని ప్రముఖ సాహితీవేత్త, సినిమర్శ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ముడుంబై పురుశోత్తమాచార్య, కవి, రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డి కొనియాడారు. బాలసాహితీ రత్న పెండెం జగదీశ్వర్ స్మారక జాతీయ పురస్కార ప్రదానోత్సవం-2024' సభ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ జగదీశ్వర్ రాసిన బాలల సాహిత్యాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిందని గుర్తు చేశారు. బాలల కోసమే జగదీశ్వర్ తన జీవితాన్ని వెచ్చించారని కీర్తించారు. ఎన్జీ కళాశాల తెలుగుశాఖ అధ్యక్షుడు తండు కృష్ణ కౌండిన్య, ప్రముఖ సాహితీ వేత్త అమ్మిన శ్రీనివాసరాజు మాట్లాడారు. అనంతరం సిద్దిపేటకు చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త గరిపల్లి అశోక్‌కు జగదీశ్వర్ స్మారక జాతీయ పురస్కారం అందించారు. సృజనసాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్ సమన్వయకర్తగా వ్యహరించిన సభలో సృజన సాహితీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ల సత్తయ్య, కవులు, రచయితలు బైరెడ్డి కృష్ణారెడ్డి, వడ్డపల్లి వెంకట్, పుప్పాల కృష్ణమూర్తి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పెందోట సోము, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతురాజు వెంకులు, వివిధ సంఘాల నాయకులు, కవులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సూర్య నారాయణరెడ్డి

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు సూర్య నారాయణ రెడ్డి

రామగిరి, జూలై 17 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి యాజమాన్యాలను ఆదుకోవాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం బుధవారం ఎంజీయూ సమావేశ మందిరంలో నిర్వహించారు. దీనికి సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. అధ్యాపకులు, సిబ్బంది వేతనాలు, మున్సిపల్ ట్యాక్స్, విద్యుత్ బిల్లులు, భవనాల అద్దెలను కట్టలేక అప్పులు చేసి చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే కళాశాలల నిర్వహణ ప్రశ్నార్థకంగా మిగిలిపోతుందని చెప్పారు. సమావేశంలో అసోసియేషన్ ఎంజీయూ అధ్యక్షుడు, నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మైలారిశెట్టి సైదారావు, కోశాధికారి దరిపల్లి ప్రవీణ్‌కుమార్, కె.రామ్మోహన్, ఉమ్మడి జిల్లాలోని కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ సహజం : సీఐ

బదిలీపై వెళ్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డితో సీఐ రఘువీర్‌రెడ్డి

నాగారం, జూలై 17 : ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమేనని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డి నల్లగొండ టూ టౌన్‌కు బదిలీ కాగా బుధవారం సీఐ రఘువీర్‌రెడ్డి ఆయన్ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సహజమేనన్నారు. ఏఎస్ఐ వెంకటరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ జడ్పీటీసీ వీరప్రసాద్ యాదవ్

అర్వపల్లి, జూలై 17 : రూ.2 లక్షల రుణమాఫీకి కొర్రీలు పెడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని జాజిరెడ్డిగూడెం మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అర్వపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. రుణం తీసుకున్న రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ ఇప్పుడు రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధన పెట్టడంతో కార్డులు లేని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షరతులు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగానే రుణమాఫీ చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో పర్సాయపల్లి స్టేజీకి చెందిన బైరబోయిన సైదులు మృతి చెందడంతో మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, నాయకులు బైరబోయిన పెద్దయ్య, అరిగె నాగరాజు, బైరబోయిన వెంకన్న, దావుల లింగయ్య, కొమారి నాగరాజు, అంకిరెడ్డి వెంకన్న, కేలోతు రవీందర్ నాయక్, దావుల నాగరాజు, ప్రసాద్, ఆకారపు శ్రీను, అంకిరెడ్డి సందీప్, బింగి సాయి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- కృష్ణా మూసీ సంగమంలో పుణ్యస్నానాలు

రామగిరి, జూలై 17: తొలిఏకాదశిని బుధవారం జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. శివ, కేశవుల ఆలయాలతో పాటు మిగతా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా చెర్వుగట్టు, పానగల్, వాడపల్లితోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు ఆచరించారు. చెర్వుగట్టు శివాలయం, నల్లగొండలోని ఛాయా, పచ్చల సోమేశ్వరాలయల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అభిషేకాలు, పూజలు చేశారు. పట్టణ ప్రముఖులతోపాటు భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

నల్లగొండలోని పచ్చల సోమేశ్వరాలయంలో భక్తుల పూజలు

దేవరచర్ల మునిస్వామి ఆలయం వద్ద భక్తజనసందోహం

సామూహిక వ్రతాలు..

మిర్యాలగూడ : తొలి ఏకాదశిని పురస్కరించుకొని మిర్యాలగూడ రైల్వే కాలనీలో గల సాయిదత్త ఆశ్రమంలో బుధవారం సామూహిక వ్రతాలు నిర్వహించారు నాగసాయి విగ్రహానికి పంచామృతాభిషేకాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, కార్యదర్శులు నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాథరావు పాల్గొన్నారు.

వాడపల్లి వద్ద

దామరచర్ల : తొలి ఏకాదశి సందర్భంగా వాడపల్లిలోని కృష్ణామూసీ సంగమం వద్దకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. మీనాక్షీ, లక్ష్మీనర్సింహస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. వాడపల్లి ఆలయాల వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వాడపల్లి ఎస్ఐ రవికుమార్ బందోబస్తు నిర్వహించారు.

మునిస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

చందంపేట : మండలంలోని యల్మల మంద గ్రామపంచాయతీ పరిధిలోని దేవరచర్లలో ఉన్న మునిస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5వేల మంది భక్తులు వచ్చినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులకు హేమా సొకార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హేమ్లాలాల్‌నాయక్, లక్ష్మానాయక్, భజరంగ్ ప్రతాప్‌సింగ్, లక్ష్మణ్, స్వామి, రాము పాల్గొన్నారు.

వాడపల్లి కృష్ణామూసీ సంగమం వద్ద భక్తుల పుణ్యస్నానాలు


మిర్యాలగూడ : సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పీఆర్‌టీయూ త్రిపురారం మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ

త్రిపురారం, జూలై 17: పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా పసుపులేటి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయనను బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల్లో పలువురు ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా వారి స్థానంలో కొత్త వారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

కృష్ణా వెనుకజలాల్లో మునిగి వ్యక్తి మృతి

చందంపేట(నేరేడుగొమ్ము), జూలై 17 : నేరేడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీలో కృష్ణా వెనుక జలాల్లోకి స్నానానికి వెళ్లిన వ్యక్తి నీటిలో మునిగి మృతి చెందాడు. హైదరాబాద్‌లోని ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు మిత్రులు బుధవారం వైజాక్ కాలనీ సమీపంలోని కృష్ణా వెనుక జలాల వద్దకు వచ్చారు. స్నానం చేసేందుకు నీటిలోకి వెళ్లిన జగదీశ్(42) నీట మునిగి మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్


గుమ్మడవెల్లిలో పీర్ల చావడి వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, జూలై 17 : పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గుమ్మడవెల్లిలో పీర్ల చావడివద్ద సవార్లకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు కలిసి శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు. ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రైతులకు తక్షణమే రైతు భరోసా అందించాలని, ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండబోయిన లింగంయాదవ్, దేవరకొండ మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు పంగ లాలయ్య, నాయకులు ఎండీ ఇస్మాయిల్, కోటేశ్ నాయక్, వడ్త్యా బాలూనాయక్, బడే మియా, లాల్‌మహ్మద్ పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

ఘనంగా మొహర్రం వేడుకలు

రామగిరి : జిల్లా వ్యాప్తంగా బుధవారం మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. గ్రామాల్లోని అషుర్‌ఖానాల్లో సవార్లను నిలబెట్టి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో పీర్ల ఊరేగింపులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో పీర్ల పండుగలో మున్సిపాల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. సాయంత్రం ఫకీర్ల విన్యాలు, డప్పు, బ్యాండు చప్పుళ్లతో పీర్ల ఊరేగింపు నిర్వహించారు. గడియారం సెంటర్‌లో చేపట్టిన పీర్ల ఊరేగింపులో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

రైతు సంబురాలకు సిద్ధం కావాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జూలై 17 :కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిందని, గురువారం రైతుల ఖాతాల్లో నగదు జమ కానున్న నేపథ్యంలో రైతులు సంబురాలకు సిద్ధం కావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రుణమాఫీ అమలు కానుందన్నారు. ఇందుకు ఇప్పటికే బడ్జెట్ కేటాయింపులు జరిగాయని తెలిపారు. రరుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు రుణపడి ఉంటారన్నారు. త్వరలోనే రైతు బంధుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లికి, కుర్మేడు గ్రామానికి, కొండమల్లేపల్లి మండలంలోని గాజీనగర్, పీఏపల్లి మండలం మేడారం గ్రామానికి 33/11 సబ్ స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, మాజీ ఎంపీపీ జాని యాదవ్, మాజీ చైర్మన్ దేవేందర్‌నాయక్, నాయకులు సిరాజ్‌ఖాన్, పున్న వెంకటేశ్వర్లు, వెంకటేశ్‌గౌడ్, పాపానాయక్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ గ్రూప్స్ కొత్త కమిటీల ప్రమాణ స్వీకారం

కొత్తగా ఎన్నికైన లయన్స్ క్లబ్ గ్రూప్ సభ్యులు

మిర్యాలగూడ, జూలై 17: లయన్స్‌క్లబ్ ఆఫ్ తరుణ, భాస్కర, చైతన్య జన సేవాసంఘం, దివ్యాంగ, వనిత, డైమండ్ క్లబ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం పట్టణంలోని విఘ్నేశ్వర ఎస్టేట్‌లో నిర్వహించారు. తరుణ క్లబ్ అధ్యక్షుడిగా క్యామ మల్లేశం, కార్యదర్శిగా సామ శ్రీనివాస్, కోశాధికారిగా సురేందర్‌రెడ్డి, భాస్కర క్లబ్ అధ్యక్షుడిగా కె.రాంరెడ్డి, కార్యదర్శిగా ఆనంద్‌కుమార్, కోశాధికారిగా పింకి శర్మ, సీజేఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షుడిగా సంగు రాంబాబు, కార్యదర్శిగా గట్టు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా శంకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తీగల మోహన్‌రావు, కేవీ.ప్రసాద్, కేఎన్.ప్రసాద్, శివవంకర్‌రావు, మురళీధర్‌రావు, మురహరి, భాగ్యలక్ష్మి, సతీశ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, మాశెట్టి శ్రీనివాస్, సుందరి నాగయ్య, సాధినేని శ్రీనివాస్‌రావు, మానస, వెంకటరమణ, కర్నాటి రమేశ్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, జూలై 17: వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బుధవారం మండలంలోని కొత్తగూడెం గ్రామం వద్ద పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో మిర్యాలగూడ నుంచి ఆంధ్రా వైపు వెళ్తున్న అశోక్ లేల్యాండ్ గూడ్స్ వాహనంలో బియ్యం బస్తాలు ఉండడంతో కొత్తగూడెం గ్రామం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానించి వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. వాహనంలో 60 బస్తాల్లో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహన డ్రైవర్ కార్తీక్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పిండిపోలు పర్వతాలుకు చెందిన పీడీఎస్ బియ్యాన్ని ఆంధ్రాకు చెందిన వ్యాపారి నరసింహారావుకు అందించేందుకు తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ తెలిపాడు. వాహన డ్రైవర్‌తో పాటు వాహనంలో ఉన్న గోపీ, బియ్యం వ్యాపారులు పర్వతాలు, నరసింహారావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మూడు నెలల కాలంలో 11 కేసులు నమోదు చేసి 330 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

గాయకుడు నరేశ్ మృతి

- నివాళులర్పించిన ప్రముఖులు

వేముల నరేశ్(ఫైల్)

నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

శాలిగౌరారం, జూలై 17 : మండలంలోని ఊట్కూర్ గ్రామానికి చెందిన గాయకుడు, కళాకారుడు వేముల నరేశ్(36) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్నతనం నుంచి పాటలు పాడడంలో దిట్ట అయిన నరేశ్ తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ఉద్యమానికి ఊపిరి పోశాడు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తెలంగాణ సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పలువురి నివాళి

వేముల నరేశ్ మృతి చెందాడనే వార్త తెలుసుకొని పలువురు ప్రముఖులు, అభిమానులు అధిక సంఖ్యలో ఊట్కూరు గ్రామానికి తరలివచ్చారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి నరేశ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వీరేశం సతీమణి వేముల పుష్ప, గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్, మాజీ జడ్పీటీసీ ఎర్ర రణిలాయాదగిరి, యానాల పాపిరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, ఐతగోని వెంకన్న గౌడ్, వేముల గోపీనాథ్‌తో పాటు అభిమానులు నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ రాంబాబు

మహిళ మెడలో బంగారం చోరీ

చిలుకూరు, జూలై 17 : మండలంలోని బేతవోలు గ్రామ శివారులోని పోలేనిగూడెం రోడ్డులో బుధవారం మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకుళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేతవోలు గ్రామ శివారులో గల రైస్ మిల్లు వద్ద అదే గ్రామానికి చెందిన కడారి చంద్రమ్మ భర్త ముత్తయ్య, కుమార్తె ఉమతో కలిసి పొలంలో పని చేస్తున్నది. రోడ్డు పక్కన పని చేస్తున్న చంద్రమ్మ వద్దకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులతో బైక్‌పై వచ్చి ఫలానా రైతు పొలం ఎక్కడా అని అడిగారు. వివరాలు చెప్తున్న క్రమంలో చంద్రమ్మ మెడలో నుంచి తులం విలువైన బంగారు గొలుసును లాక్కొని ఉడాయించారు. ఆమె కేకలు వేయడంతో చుట్టు పక్కల వాళ్లు వచ్చినా అప్పటికే దుండగులు పోలేనిగూడెం రోడ్డుకు పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ రాంబాబు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నేరేడుచర్ల, జూలై 17 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమ నేత కేసీఆర్ వెన్నంటే ఉండి కీలక పాత్ర పోషించడంతో పాటు అనేక కేసుల్లో జగదీశ్‌రెడ్డి జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. దవాఖానల్లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

వ్యకిపై కేసు

హుజూర్‌నగర్ , జూలై 17 : మఠంపల్లి మండలం కొత్త తండాకు చెందిన బాణోత్ రవీందర్ తన ద్విచక్ర వాహనంపై 10 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా బుధవారం పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. రవీందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జునరెడ్డి పేర్కొనారు.

వ్యాయామ ఉపాధ్యాయ సంఘ మండల కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు రమేశ్

కార్యదర్శి పరమేశ్

హాలియా, జూలై 17: అనుముల మండల వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా కాకునూరి రమేశ్, కార్యదర్శిగా బుయ్య పరమేశ్, ఉపాధ్యక్షుడిగా పులుగు చంద్రశేఖర్, ట్రేజరర్‌గా వల్లందాస్ సురేశ్, గౌరవాధ్యక్షులుగా చెన్నుపాటి డోమినిక్, యడవల్లి రాంబాబు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆవుల చంద్రశేఖర్, మంగ్యానాయక్, పిల్లి రవి, నరేశ్, అనుముల మహేశ్, అనిల్ చంద్ర, పర్వతాలు, జై కృష్ణ, పరమేశ్, రాజేశ్, సాయిరెడ్డి, నాగయ్య, శివాజీ, లక్ష్మణ్, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

'షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి'

అడవిదేవులపల్లి, జూలై 17: రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుత